ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 23-6-1963

రచయితగ, కళాతపస్విగ గాంధీజీ

ఆధునిక గుజరాతీ సాహిత్య వికాస రూపు రేఖల్ని తీర్చి దిద్దిన కీర్తి ప్రతిష్ఠలు మహాత్మాగాంధీ వలెడి సంగతి బహుస్వల్ప మందికే తెలుసుననుటలో నతిశయోక్తి లేదనుకుంటాను. ఈనాడు గుజరాతీ భాష ఆధునిక విచార ధారలకు భావసంపత్తికి సాధనమై నవనవోన్మేషి. తరూపం దాల్చుతూ ముందుకు పొగడానికి, అందున గోచరించే మహిమాన్విత శక్తికి మూలకారణం — ప్రేరణకర్త గాంధీయే యనెడి విషయం విస్మరించరానిది కేవలం గుజరాతియే కాదు. ఆంగ్ల భాషపైనా ఆయన ప్రభావం ప్రసరించింది. గాంధీ రచనా విధానం ఒక అమర కళాకారుని శైలి ఆయన లేఖిని నుండి పుట్టించిన ఏ శబ్దం వ్యర్థం కానిది; ప్రతిశబ్దం తూచితూచి ఆయన వాడాడు. ప్రతిశబ్దం తన స్థానమున ప్రాణ ప్రతిష్ఠ కల్గివుంటుంది: ఆయన రచనా విధానంలో ఆడంబరం కాని, శృంగారం కాని కానరాదు. సరళ-సహజమైన ఆశైలి అద్భుత సౌందర్యాని నలుచెరగులా వికీర్ణిస్తుంది. ఒక్కొక్కచో చిన్న చిన్న వాక్యాలలో అశబ్దాలుఅనంత భావసౌందర్యాన్ని పూరించుతాయి. గోవు, వితంతువు, భారతీయ వారి ఆది గాగల విషయాలపై వ్రాసిన వాక్యాలు గద్య కావ్యాలుగా గోచరిస్తాయి. "గో మాత దయా మయుక వితే" ఈ లఘు వాక్యంలో ఆ సాధు ప్రాణి జీవితాన్ని హృద్యంగంగా నిర్వచించారు. ఆ కథనంలో ఎంతటి భావోద్రేకం, ఎంతటికి కళాశిల్పం యిమిడి వుంది! "ద్వేషం సచాఘాతుక మైనది ప్రేమ యెన్నటికి నశించేది కాదు — అది అమరమైంది" "సంఖ్యా బలం — అలసులకు భీరు మనస్కులకు మాత్రమే ఆనందదాయకమైంది. ఆత్మ శక్తి సంపన్నులైన వీరుడుఒంటిగా నిలచి పోరాడుటలోనే ఆనందం—సంతృప్తి పొందుతాడు" "వివాహమనే ప్రహసనాన్ని రద్దుచేస్తుంది." ప్రేమ మాటలాడదు. మాటలాడేది "ప్రేమ కాదు" అనెడి వాక్యాలు నిజానికి వాక్యాలు కావు అవిఅమర కావ్య కళా ఖండాలు.

ఆయన వ్రాసిన గ్రంథాలు, వ్యాసాలు, "నవజీవన్" "యంగ్ ఇండియా" మొదలయిన పత్రికలలో ప్రచురించబడిన విచార సరళిని చూస్తే భాషపై ఆయన కలమునకు గల శక్తి సామర్థ్యాలెట్టివో స్పష్టంగా గోచరిస్తాయి. ఎంతో మంది ఆంగ్ల యాత్రికులు, లేఖకులు ఆయన ఇంగ్లీషు భాషను వేనోళ్ళ కొనియాడారు.ఆయన విచార సరళి అతిసూక్ష్మమూ, తీవ్రమూ కావడానికి కారణం భాష తనంతకానే ఉదాత్తమూ, దివ్యమూనైన అయన భావాలకు అనువర్తినియై నడచింది.

గాంధీ ఒక కళాకారుడంటే అభిప్రాయం ఆయనేదో మహాత్తర చిత్రవిచిత్ర వర్ణ చిత్రం చిత్రించడం కాని కోమల కాంత పద సమన్వితా కవనాన్ని అల్లేడని కాని కాదు. ఆయనొక మధుర సంగీత గాయకుడని. వాయిద్యకాడని అంతకంటే అర్థం కాదు. ఆయన కళాకారుడంటే — ఆ యన లో కళ అత్యంత వికసిత రూపం దాల్చిందనే చెప్పాలి ఆయన జీవితమే మహోన్నత కళకు నొక ప్రతీకం. ఆయనే ఒక సచేతనమైన కావ్యం. ఆయన ఆత్మ సతతం ఝంకృతిని ఝరింపజేసే వీణా వాద్యం. ఆవీణా తంత్రుల నుండి ఆత్మ సమర్పణ రాగ మాలికా స్వరం నిస్వన మవుతూ వుంటుంది, నిరాఘాటంగా సాగిపోయే కర్మమయజీవన మృదంగంపై గంతులు వేస్తూ జగత్తు నంతా అస్వరం ఉత్సాహపంతం చేస్తుంది గాంధీ ఒక శ్రేష్ఠ కర్మకళావిదుడు. ఆయన ఒక చోట అంటాడు—"ఋత్విపానలతో అలమటించే జన సముదాయంతోరే కవిత్వం ప్రాణదాయక మైన భోజం" ఆయన, కావ్యాన్ని కర్మశీలమైన మానవీయమైన కరుణతో పరిస్రావితం చేసాడు. ఆయన హృదయంలో సదాకరుణామృత నిర్ఝరిణి ప్రవాహిత మవుతూ వుండేది. గనుకనే ఆయన కార్యకలాపాలో కావ్య సౌష్ఠవం మనందర్శిస్తాము. వాస్తవం చెప్పాలంటే. దండి సత్యాగ్రహ యాత్ర పద్ధతి గాంధీ వినా మరెవ్వరూ రూపొందించలేరు. ఈ యాత్ర విధానంలో ఒక శ్రేష్ఠ కళాకారుని ముద్రకన్పడుతోంది. ఇట్టి ప్రణాళిక ఒక కవి తప్ప మరెవరు రూపొందించ గలరు?

గాంధీ "కళకళ కొరకు" అనే సిద్ధాంతాన్ని అమోదించాడు. ఆయన వర్ణు వర్ణ పలికళా నైతిక విలువల్ని మాత్ర ఆరాధిస్తాడు కళను నైతిక ప్రేరణగానూ, నైతికత క్షివికాసంగానూ ఆయన గుర్తిస్తాడు. ఆయన వుద్దేశం ప్రకారం సర్వ కళలు, ఆత్మ లేదా మానవుని అంతరంగిక దివ్యత్వాన్ని ప్రకటించే సాధన సంపత్తి మాత్రమే.ఆత్మానుభవానికి సహకరించేవే కళలువర్ధిల్లు వర్ధిల్లె గాంధీయు నూ ప్రకృతియందుఅత్యంతరమణీయము అనంత సౌందర్యాన్ని దర్శించాడు. ప్రకృతి అనంత సౌందర్య సరోవరంలో స్నానమాడితే ఆయన మానసిక శ్రాంతి దూరమయ్యేది ఆత్మ యొక్క తేజస్సు శరద్రాత్రి చంద్రుని నిర్మల చంద్రికల్లా బహిరతమయ్యేది. ఒక చోట— "నేను సూర్యాస్తమయపుసమతను హిమకిరు నిసౌందర్యాన్నిదర్శించినప్పుడూనా అంతఃకరణం ఈశ్వరుని ఆరాధనలో వ్యాప్తి చెందుతుంది" అన్నాడాయన మునిముని నవ్వునవ్వే మొగ్గను చూసి ముగ్ధుడయే కవి కులానికి చెందిన వాడు గాంధీ ఆది వ్యానంద చంద్రికల్ని విక్షీరించే మొగ్గలో సర్వశక్తి సంపన్నుడైన భగవానునిమంద స్మితాన్ని ప్రత్యక్షంగా దర్శించుకునే వాడాయన. ఒక నాటి రాత్రి మీరాబెన్ నూలువడుకుపని కుపకరి చులపై తుమ్మ ఆకుల రెమ్మలను గుత్తుగా త్రుంచి తెచ్చింది గాంధీచూసాడు. ప్రతి ఆకుముకుడిదీంచుకు పోయి గాఢనిద్రలో నిమగ్నమైయున్నట్లు గమనించాడు. దుఃఖ భరిత నేత్రాలతో మీరాబెన్‌ను చూసి కవి గాంధీ అన్నాడు—" వృక్షాలూ మనవలె ప్రాణముంది.అవిఉచ్ఛ్వాస—నిశ్వాసాలను విడుస్తాయి, తిండి తింటాయి. నీరుత్రాగుతాయి. మనవలె వాటికి నిదురఅవసరం అందుచేత రాత్రిసమయంలో అవి నిదురపోవుచున్నపుడువాటిఆకులను త్రుంచడం నిర్దాక్షిణ్యంతో కూడిన ఘాతుక చర్య నిన్నటిసభలోనీవు నావుపన్యాసాన్ని విని యేవుంటావు. నేనా సభలో పుష్పాలను గూర్చి మాట్లాడాను. ప్రజాసేవం గొప్ప వార్థమై నాపై పసరడానికి లేదా హారంగా వెయడానికి కొంగ్రొత్త కోమలమైన పూలమొగ్గల గుత్తులను త్రుంచి తెస్తారు. దానివల్ల నాకు కలిగే దుఃఖం యెలాంటిదో వారికేమి తెలుసు? మనకు తడిగర ప్రాణికోటికి గల సంబంధాన్ని అనుభవ పూర్వకంగా గమనించి గ్రహించాలి"

శుద్ధ సంగీతమంటే గాంధీకి అనన్య ప్రేమ. అందుచేతాలోలు ఆయన సంగీతానికి దైవందిన అక్రమ కార్యక్రమంలో స్థానమిచ్చాడు. ఆయన శబ్దాల్లోనే చెప్పాలంటే— "సంగీతం నాకు శాంతి నిచ్చింది "అన్నాడాయన .... "సంగీతం నాలోనున్న క్రోధాన్ని జయించడంలో పూర్తిగా చేయూతనిచ్చి సహకరించింది ఏదైనా భజన గీతం నా అంతఃకరణంలో ప్రవేశించినట్లుగా అదే భావాన్ని కల్గియున్న గద్య రచన నన్ను ప్రర్శించుటలో సఫలీకృతం చెందలేకపోయింది" స్వర్గీయ ద్విజేంద్రలాల్ రాయి సుప్రముడు సుప్రసిద్ధ గాయకుడు అ యిన దిలీప్ కుమార్ రాయ్‌తో ఒకసారి గాంధీ అన్నాడు—" నేను సంగీతానికి వ్యతిరేకి నెలా అవుతాను? సంగీతంలేని భారతీయ ధార్మిక జీవితాన్ని గూర్చి వూహించనైనా వూహించలేను. సంగీతాన్ని ప్రేమించినట్లుగానే నేను అన్ని కళల్ని ప్రేమిస్తాను దురదృష్ట వశాత్తు కళల పేరిట నేడు అనేక వస్తువులు చెలామణి చేయబడుతున్నాయి. నే ను వా టి కి వ్యతిరేకిని కళకు హృదయం అవుసరం: దాని రహస్యాన్ని అవగతం చేసికోవడానికి విద్య, జ్ఞానం అవుసరం". ...."తపస్సు జీవితంలో సర్వోత్కృష్టమైనకళ. జీవితం సమస్త కళల్లోనూ శ్రేష్ఠమైనది. కాగా జీవించడం నేర్చినవాడే నిజమైన కళాకారుడని నేను భావించుచున్నాను, ఉత్తమ జీవితానికి భూషిక కళావిహీనమైన సాధనతో యెలా చిత్రింపబడగలదు? జీవితాన్ని ఉన్నత ధరాతలంపై ప్రతిష్ఠించడమే కళకు ధ్యేయం కావాలి అదే దాని విలువలకు ఆధార భూతం. నిజం చెప్పాలంటే జీవితమే ఒక కళ. కళ జీవితానికి దాసి. జీవితానికి సేవచేయడమే కళకు కర్తవ్యం..... కళ విశ్వకళ్యాణానికి ఉపయోగపడాలి. కళ జీవితంపట్ల జాగరూకతగా మెలగాలి".

గాంధీవుద్దేశ్యంలో సత్యంలో అద్భుతమైన సౌందర్యం సమాహితమైవుంది. సత్యం ద్వారానే నిజమైన సౌందర్య దర్శనం కల్గుతుంది. సుందరంలో సత్యం శివం అన్వేషించడానికి బదులు ఆయన సత్యంలోనే సౌందర్యాన్ని, శివాన్ని అన్వేషించాడు. ఇలా ఆ యన ఒక నైతిక(ఉపయోగితావాది)కళాకారుడు: ఆయన సమస్త జీవితం ఆత్మ సౌందర్యంతో జాగృతమైవుంది. ఆ యన కళా తపస్వి ఇంతకూ, ఆయన్ని ఒక శ్రేష్ఠతమ కళకు సౌందర్య ప్రత్యేక స్వరూపమంటే తప్పేమిటి!

('యుగాధార్ గాంధీ' అన్న గ్రంథాధారంగా)

పిన్నింటి సత నారాయణ



ఢిల్లీసఫర్‌జంగ్ విమానాశ్రయంలో 75అడుగుల ఎత్తుగల టవర్ పై నెలకొల్పిన ఆధునిక రాడార్ యంత్రం

చౌ ఎన్-లై మాటలు, చేతలకు మధ్య అఖాతం

టిబెట్, భారతదేశాలు 1954 ఏప్రిల్ 29న వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న రెండు నెలలకు చౌ—ఎన్ లై 1954 జూన్ 25—27ల మధ్య భారత దేశానికి వచ్చారు. ఈ ఒడంబడిక ఉపోద్ఘాతంలో పంచశీల పంచ సిద్ధాంతాలు పొందుపరబడ్డాయి.

చౌ—ఎన్ లై 1954 జూన్ 25న ఢిల్లీ చేరగానే "చైనా ప్రజలు, ప్రభుత్వం, భారత ప్రజలతోనూ, ప్రభుత్వంతోనూ స్నేహ సంబంధాలకు వువ్విళ్ళూరుతున్నారు ఆసియాలోనూ, ప్రపంచంలోనూ శాంతి పరిరక్షణకు చైనాభారత దేశాలలోని 960 మిలియన్ల ప్రజల సఖ్యత అత్యంతా వశ్యకం" అని అన్నారు.

మరునాడు జూన్ 26న చైనా ప్రధాన మంత్రి ప్రభుత్వ విందులో మాట్లాడుతూ, ఆసియా శాంతి పరిరక్షణకు భారత దేశం చేస్తున్న కృషిని ప్రశంసించారు శాంతి స్థాపనకు కంకణం కట్టుకున్న భారత దేశం వంటి దేశం తమకు పొరుగు దేశం కావడం సంతోషదాయకమనీ, కొరియాలో శాంతి స్థాపనకు భారత దేశం ప్రశంసనీయమైన కృషి చేసిందనీ ఇండో—చైనా శాంతి స్థాపనకు జనీవా సమావేశంలో కూడా భారత దేశం ఎంతో కృషి చేసిందని చౌ—ఎన్ లై మెచ్చుకున్నాడు. ఆసియా శాంతి రక్షణకు భారత దేశం వహిస్తున్న పాత్రి ఎంతగానో వుపకరించ గలదన్నారు కూడ

1954 జూన్ 28న చైనా భారత ప్రధాన మంత్రులు చేసిన సంయుక్త ప్రకటనలో పంచశీల సిద్ధాంతాలు పునరుద్ఘాటించ బడ్డాయి. అయితే చౌఎన్ లై భారత దేశం వచ్చివెళ్లి మూడు వారాలు తిరుగక మునుపే భారత ప్రాంతంపై తొలిసారి తన హక్కును చైనా ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్‌లోని బారాహితీ ప్రాంతంలో భారత సేనలు దిగాయంటూ చైనా అధిక్షేపణ తెలుపుతూ తన హక్కును కూడా ప్రకటించింది. 1954 ఆగస్టులో చైనాసేనలు బారాహితిలోకి ప్రవేశించడానికి ప్రయత్నించాయి

ఆతర్వాత నెలలలో స్నేహ భావాన్ని ప్రకటిస్తూనే బారాహితీ పై తన హక్కును కమ్యూనిస్టు చైనా పునరుద్ఘాటిస్తూనే వున్నది, 1955 జూన్ 28న బారాహితీలో చైనా సేనలు అక్రమంగా విడిసినందుకు భారతదేశం అసమ్మతిని తెలియ చేసింది 1955 సెప్టెంబరు 15న ఉత్తర ప్రదేశ్‌లోని చామ్‌జాన్‌లోకి చైనా సేనలు ప్రవేశించాయి.

సరిహద్దు అతిక్రమణ

పంచశీల సూత్రాలకూ, కాండుంగ్ ప్రకటనలకూ తాము కట్టుబడి వుంటూ మని చెబుతూనే చౌ—ఎన్ లై ప్రభుత్వం 1956లో తమ సేనలను భారత సరిహద్దు అవలి వైపుకు పంపింది. 1958 ఏప్రిల్ 28వ తేదీన ఒక చైనా సాయుధ సైనిక బృందం ఉత్తర ప్రదేశ్‌లో నీలాంగ్‌కు ఒక అరమైలు దూరుగా శిష్ఠ వేసింది. 1956 జూలై 26వ తేదీన చైనా ప్రభుత్వం తుంజుస్లా కనుమ సరిహద్దు కనుమ కాదని ప్రకటించింది. 1956 సెప్టెంబరు 1, 10 తేదీలలో చైనా సేనలు నీతీ కనుమదాటి భారత దేశంలోకి చొచ్చుకు వచ్చాయి. 1956 సెప్టెంబరు 20వ తేదీన ఆ సేనలు హుప్సాంగ్ ఖుద్ వరకూ వచ్చాయి. బలప్రయోగం చేస్తామని బెదిరించాయి.

చౌ—ఎన్ లై రెండవ పర్యటన

భారత—చైనా సరిహద్దులో పరిస్థితి యిలా వుండగా చైనా ప్రధాని 1956 నవంబరు 28వ తేదీన రెండోసారి న్యూఢిల్లీ వచ్చారు. ఆ పర్యటన సందర్భంగా శ్రీ చౌ—ఎన్ లై రెండు ముఖ్య ప్రకటనలు చేశారు. భారత పార్లమెంటు సభ్యుల నుద్దేశించి ప్రసంగించిన సందర్భంగానూ అదే రోజున ప్రభుత్వం విందు సందర్భంగా ఆయన యీ రెండు ప్రకటనలూ చేశారు. చైనా తరువాతి చర్యలను బట్టి యీ ప్రకటనలు బూటకాలనీ వారి మాటలకూ, చేతలకూ పొంతన లేదనీ సుస్పష్టమవుతుంది.

1956 నవంబరు 26వ తేదీన భారత పార్లమెంటు సభ్యుల సమావేశంలో శ్రీ చౌ—ఎన్ లై ప్రసంగిస్తూ భారత చైనా సంబంధాలు ప్రపంచ చరిత్రలోనే విశిష్టమైనవని వర్ణించారు. "ఇండియా చైనాలు రెండు పెద్ద దేశాలు. వాటి ఉమ్మడి సరిహద్దు కొన్ని వేలమైళ్ళ నిడివైనది. ఉభయ దేశాలమధ్య చిరకాలంగా వస్తూన్న ప్రగాఢ స్నేహ సంబంధాలు ఉభయ దేశాలకూ గర్వకారణం" అన్నారు శ్రీ చౌ—ఎన్ లై.

"ఐక్యరాజ్య సమితిలో చైనాకు న్యాయంగా రావలసిన స్థానాన్ని సాధించేందుకు భారతదేశం సాగిస్తున్న కృషిని చైనా ప్రభుత్వమూ, ప్రజలూ ఎన్నటికీ మరువలేరు" అని గూడా ఆయన అన్నారు.

ప్రపంచంలో శాంతి స్థాపనకు భారత దేశం సాగిస్తూన్న అవిరళ కృషినిఆయన ఘనంగా వర్ణించారు కూడా. శాంతియత నివారణపై పంచ సూత్రాలను రూపొందిచడంలోనూ, ఆసియా, ఆఫ్రికా, రాజ్యాల తొలి మహాసభను ఏర్పాటు చేయడంలోనూ భారత దేశం వహించిన పాత్ర ప్రముఖమైనదనీ, కొరియా, ఇండో—చైనాలలో యుద్ధ జ్వాలలను ఆర్పివేయడంలో భారత దేశం అమూల్యమైన దోహదం నూర్చినదనీ కూడా ఆయన అభివర్ణించారు

అదేరోజు సాయంత్రం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ చైనా ప్రధాని "ఉభయుల సంబంధాంధాల సన్నిహితత్వం" గురించి ప్రస్తావించారు "భారతదేశంలో మాకు మాభాషాన అన్నదమ్ముల ఇంట్లో వున్నట్లుగా అనిపిస్తున్నది"అన్నారాయన.

ప్రధాని నెహ్రూను అభినందిస్తూ ఆయన భారత ప్రధానిగా, భారత ప్రజల నాయకుడుగా ప్రపంచశాంతి పరిరక్షకుడుగా, చైనా ప్రజలకు మంచి మిత్రుడుగా అభివర్ణించారు.

ఈ మాటలన్నీ విన్నాక మన సరిహద్దులఅతిక్రమణల ఇతరసరిహద్దుసంఘటనలు చేపలంస్థానికైనా సైనికాధికారులు పరిస్థితిని సరిగా అర్థం చేసుకోకపోవడం మూలంగా సంభవించాయేమోనని చాలా మందికి అనిపించింది.

ఇండియా ప్రభుత్వం 1957 జూన్ 5వ తేదీన టిబెట్టులోని యాటుంగ్‌లో వారి వినియోగం క్రింద లేదా వారి ఆక్రమణలో ఉన్న భూములను చైనా ప్రభుత్వానికి తిరిగి ఇచ్చివేసింది.

ఈ వైఖరిని చైనా ఎలా అర్థం చేసుకొన్నది?

దీనికి ప్రతిఫలం ఏమిటి? 1957 అక్టోబరు 3వ తేదీన నేపాల్ ప్రాంతంలోని బాలాంగ్‌లోకి ఒక చైనా దళం చొచ్చుకొని వచ్చి అతిక్రమణ జరిపింది. ఇలా ఒక్కసారి కాదు అటు తర్వాత ఇలా చాలాసార్లు జరిగింది. ఇదంతా వారి దీర్ఘకాలిక యుద్ధ తంత్రంలో భాగమని క్రమంగా స్పష్టమయ్యింది. 1960లో చైనావారు కొత్త ప్రాంతాలలో పరిహద్దులను ఇక్కడి కొంతదూరం అక్కడి కొంతదూరం అతిక్రమించడం ప్రారంభించారు ఆ సంవత్సరం జూలై మాసంలో చైనావారు లడఖ్‌లో ఖుర్నాక్ కోట ఆక్రమించుకొన్నారు. రెండు నెలల తర్వాత సెప్టెంబరులో చైనా కాపు ఆక్సాయ్—చిన్‌కు ఉత్తర భాగంలో ఒకచోట భారత గస్తీదళాన్ని పట్టుకొని అయిదు వారాలపాటు బంధించి ఉంచి వారిని అవమాన పరిచారు. ఆ పిమ్మట వివిధాల బాధించి చివరకు విడిచి పెట్టారు. ఆ నెలలోనే చైనావారు మళ్ళీ ఉత్తర ప్రదేశ్‌లో బారాహుటీలోకి ప్రవేశించారు అంతేకాదు నేపాలో లోహిత్ విభాగంలోకి చొచ్చుకొని వచ్చారు.

ఇండియా భూభాగంలో రోడ్డు నిర్మాణం

ఈ లోపల చైనావారు లడఖ్‌కు చెందిన ఆక్సాయ్‌చిన్ ప్రాంతం మీదుగా మోటారు వాహనాలు వెళ్లేందుకు వీలైన రోడ్డు నిర్మించారు. ఇలా నిర్వివాద ప్రాంతమైన భారత భూభాగం గుండా భారత ప్రభుత్వం వద్దనుంచి ముందుగా అనుమతి పొందకుండా కశ్మీరం భారత ప్రభుత్వానికి ఈ విషయం తెలియచెయ్యకుండా ఇలారోడ్డు వేసినందుకు భారత ప్రభుత్వం 1950, అక్టోబరు 18వ తేదీన చైనా ప్రభుత్వానికి నిరసన పత్రం పంపింది. అటు తర్వాత ఉత్తర ప్రదేశ్‌లో అల్మోర్, సాంగ్‌ఘర్ ల్లాలలో చైనావారు స్థావరాలు ఏర్పాటు చేసుకొన్నట్లు తెలిసింది.

ఇక ఆ తర్వాత చైనా హఠాత్తుగా ఒక్కసారి భారత దేశానికి చెందిన విస్తృత భూభాగం తనదే అనడం ప్రారంభించింది. 1958, డిసెంబర్ 14వ తేదీ నాటి భారత ప్రధాని లేఖకు సమాధానం ఇస్తూ చైనా ప్రధాని 1959 జనవరి 23 తేదీ నాటి లేఖలో భారత భూభాగానికి చెందిన సుమారు 50000 చదరపు మైళ్ళ ప్రాంతం తమకు చెందవలసి ఉన్నదని ప్రకటించారు. చైనావారు ఈ ప్రాంతంపై తమ హక్కు ప్రకటించడం ఇదే మొదటిసారి. ఈ లేఖలో చౌ—ఎన్ లై సంప్రదాయసిద్ధమైనసరిహద్దు రేఖను అధికారికంగా గుర్తించడం లేదనీ చైనా భారతదేశాల సరిహద్దు రేఖ లాంచన ప్రాయంగా గుర్తించ లేదనీ పేర్కొన్నారు. చైనా భూగోళ పటాలలో ప్రచురింపబడిన చైనా భారత దేశాల సరిహద్దు రేఖను గురించి ప్రస్తావిస్తూ చౌ—ఎన్ లై "ఇప్పుడు దేశంలో ప్రచురించబడుతున్న భూగోళపటాలలో చైనా సరిహద్దులను గత అనేక దశాబ్దాలుగా చైనా భూగోళపటాలకు అనుగుణంగానే గుర్తించడం జరుగుతోంది అని వ్యాఖ్యానించారు.

సరిగ్గా ఈ భూగోళ పటాలను గురించే ప్రస్తావిస్తూ చౌ—ఎన్ లై పూర్వం 1954లో భారత ప్రధాని నెహ్రూతో అవన్నీ కొమింటాంగ్ ప్రభుత్వం తయారు చేసిన పాతకాలపు గోళ పటాలనీ, వాటిని సవరించడానికి చైనా ప్రభుత్వానికి సమయం లేకుండా ఉన్నదనీ అన్నారు.

1960 జూలై లో చైనా సైనికులు లడఖ్‌లో వాంగార్ సరస్సుకు పశ్చిమ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి, ఆయుధాలు పోలీసులను పట్టుకొని స్పాంగుర్‌లో ఒక శిబిరం ఏర్పాటు చేసికొన్నారు ఆగస్టులో కాశ్మీర్ రంగంలో చైనా సాయుధ గస్తీదళాలు అంకెమోనేలోకి ప్రవేశించాయి వారు లాంగ్జూకు చెందిన భారతీయ సరిహద్దు స్థావరాన్ని ఆక్రమించుకొన్నారు. 1959 అక్టోబరులో లాంగ్ చెన్‌లోకి అక్రమంగా ప్రవేశించారు. భారత భూభాగంలోని 40 మైళ్ళ ముందుకు వచ్చి ఒక భారత గస్తీ దళాలకి చెందిన అరుగురు సైనికులను చంపి, మరో పదిమందిని పట్టుకొన్నారు. అటుతర్వాత నెలలో చైనావారు ఆక్సాయ్‌చిన్ ప్రాంతానికి పశ్చిమంగానూ, దక్షిణంగానూ ఇంకా ముందుకు చొచ్చుకొని వచ్చి ఆ ప్రాంతంలో రోడ్డు వేశారు

ఇలా సరిహద్దుల విషయంలో రెచ్చగొడుతూనే, కవ్వింపు చర్యలకు పూనుకొంటూనే ఉన్న సమయంలో

(మిగతా 5వ పేజీలో)

మహామనీషి జగదీశ చంద్రబోసు

ఇదొక శాస్త్ర యుగము. మానవుని మస్తిష్క వికాసంతో శాస్త్రము నాటికి యెంతో అభివృద్ధి చెందుతున్నది ఈనాడు యీ శాస్త్ర విజ్ఞాన వికాసంలో ప్రతి దేశమూ ఒక దానితో మరొకటి పోటీ పడుచున్నది. ఈ నాడు మన భారత దేశంలో కూడా శాస్త్ర పురోగతికి యెన్నో ప్రయత్నాలు జరుగుతూనే వున్నవి. ఈ శాస్త్ర విజ్ఞాన పురోగతికి పునాదులు వేసి అందులో కృత కృత్యులైన శాస్త్రవేత్తలు భారత దేశంలో యెందరో వున్నారు. వారిలో ప్రముఖ శాస్త్రవేత్త జగదీశ చంద్రబోసు ఒకరు.

జగదీశ చంద్రబోసు వంగ దేశమందలి "రాజిల్" అనే గ్రామములో 1858 సం॥ నవంబరు 30 వ తేదీన జన్మించారు ఈయన తండ్రి భగవాన్ చంద్రబోసు ఒక ప్రభుత్వాధికారి. జగదీశ చంద్రబోసు విక్రమపురంలో తన ప్రారంభ విద్యను కొనసాగించారు. కలకత్తాలోని "సెంట్ విజేయర్" స్కూలు మెట్రిక్యులేషన్ పరీక్షలో వుత్తీర్ణులై నారుతదుపరి బి. ఎ. పట్టా కూడా పొందినారు, ఆ సమయములో ఈయనకు వైద్య శాస్త్ర మభ్యసించవలెనని కోర్కె కల్గింది. వెంటనే అడమెడికల్ కాలేజి వైద్యశాస్త్ర పారంభ పరీక్షలో వుత్తీర్ణులైనారు. అటటి వాతావరణ మనుకూలముగా లేని కారణంగా యందు ప్రదర్శన మిచ్చినారు విశ్వ ఖ్యాతి నార్జించిన యెందరో విదేశ శాస్త్రవేత్తలు వీరి యఖండ మేధాశక్తిని వేనోళ్ళ కొనియాడినారు బెంగాలు ప్రభుత్వము పరిశోధనలకై ప్రతి యేడూ ఈయనకు కొంత ధనమిచ్చినారు తదుపరిరియల్ సొసైటీ వారి పిలుపై రానుడ వెళ్ళి అచ్చట యెన్నో ఉపన్యాసములిచ్చి యెంతో మంది ప్రఖ్యాత శాస్త్రవేత్తల మన్ననల నందినారు. ఈయన కాంతి ప్రసరణమునకు ఛాయాగ్రహణమునకు సంబంధించిన విశిష్ట ప్రయోగములకు కావలసిన సాధనముల సన్నిటితో స్వయముగ సమకూర్చుకొని పరిశోధనలు జరిపినారు. కాని యింతలోనే ఆయన దృష్టి వృక్ష శాస్త్రము వైపుమరలినది. అందుచే వృక్షశాస్త్రమునకు సంబంధించిన పరిశోధనలు జరుపసాగినారు. ఆ పరిశోధనలందు కృతకృత్యులై యెన్నోసూత్రములను తెలియజేసి వృక్షములకు కూడ ప్రాణము కలదని, భయము,కాధ మున్నగునవి కూడ వాటికి కలుగునని రెసొనెంట్ రికార్డర్ యనుయంత్రము ద్వారా నిరూపించి చూపినారు. వెను వెంటనే పరిశోధనలు జరిపి "క్రెస్కోగ్రాఫ్" యనెడి ఒక నూతన యంత్రమును కనుగొనినారు. ఈ నూతన యంత్రము మొక్కల పెరుగుదలను యెంతోచక్కగ వివరించి చెప్పగలదు. ఇట్టి మహత్తర శాస్త్రవేత్తను భారత ప్రభుత్వము 1900 సం॥లో అంతర్జాతీయ మహాసభకు సభ్యునిగ పంపినది, తదుపరి జగదీశునికి విదేశముల నుండి యెన్నో ఆహ్వానములు వచ్చినవి. వారి యాహ్వానముల తిరస్కరింపక ఆ యా దేశములకు వెళ్ళి వెళ్ళు ఉపన్యాసము లిచ్చినారు వారి మేధాశక్తికి ప్రజలు ప్రముఖ శాస్త్రవేత్తలు బోహారులర్పించినారు.

ఈయన కేవలము శాస్త్రవిజ్ఞానమందే గాక సాంఘిక సారస్వత, రాజకీయములందు కూడ అరిసేరిన దిట్ట. వంగ భాషయందు విశేష పాండిత్యము కార్జించినారు. వీరి పత్ని శ్రీ మతి అబలాబోసు కూడచక్కనివిజ్ఞానసంపత్తి గల సద్గుణవతి, వైద్య విద్య నభ్యసించి ప్రజాసేవ చేసినవుత్సాహమూ రీతి విధముగ శాస్త్రవిజ్ఞానమును వృద్ధిచేసి యెంతో మందిశిష్యులను తయారుచేసి భారత దేశ శాస్త్ర విజ్ఞాన పురోగతికి పునాదులు వేసినారు. తొలిసారిగ వృక్షశాస్త్ర చరిత్రలో అఖండ మేధాశక్తిని కనపర్చి యావద్విశ్వ విఖ్యాత శాస్త్రవేత్తల నాశ్చర్యపరచిన ప్రముఖ భారత శాస్త్రవేత్త జగదీశ చంద్రబోసు 1937 సం॥ నవంబరు 28 వ తేదీన అమరులైనారు.

స్కెచ్

తీయని ఊహలు

నేనింటి వద్ద సర్వ సుఖాలు అనుభవించే వాడిని. గడచిన రోజులన్నీ ఆనందడోలికలతో ఊగుతూ సాగేవి. ఇంట్లో తల్లిదండ్రులతో, సహోదరులతో వీధిలో స్నేహితులతో పెద్ద మనుష్యులతో, యితరులతో, అనేక సంఘటనలతో దినచక్రం రేబగళ్ళ సాయంతోడొర్లేది. జీవిత చక్రం మాత్రం దొర్లి దొర్లి నా జీవితంలో ఎప్పుడూ ఊహించని సంఘటన ఒకటి జరిగింది.

ఇట్లా వుండగా ఒకరోజు మా మిత్రులతో విహార యాత్రికని బయలుదేరేము ఆ స్థలం చాలా కొత్తది, చాలా నిర్జనమైన ప్రదేశం గూడాను. చిన్న చిన్న గుట్టలతోను, చిట్టడవులతోను, చుట్టూ కొండలతోను, ఇసుక తిన్నెలతోను కోనేర్లతోను—అందమైన చోటది. అంత పెద్ద అడవి గాదు. భయంకరమైన జీవులేవి లేవని విన్నాము కనుకనే వెళ్ళాము. పొద్దుట తొమ్మిది గంటలకు బయలుదేరిన మేము తిరుగుతూ తిరుగుతూ ఐదు గంటల వరకు వినోదాలను తిలకిస్తూనే వున్నాము. మా మిత్రులు నడుస్తూ వుండగా నేనంతలో ముఖంకడుక్కుందామని, నీరుత్రాగుదామని చిన్న కోనేరు కనబడితే వెళ్ళాను. చిన్న వింత పక్షి ఒకటి కనబడితే కొంతసేపాగాను. ఇంతలో గుట్టమీదికి వస్తే మా మిత్రుల జాడ లేదు. తీరా కంగారుగా చుట్టు ప్రక్కలా గాలించి తిరిచాను. వెతికి వెతికి వేసారాను దారి తెలియక పోయింది. దారి తప్పి నేనొంటరి నైనాను. ఇంతలో చీకటులు ఘాటుగా చిందులు త్రొక్కుతూ నలువైపులా కప్పుకున్నాయి చందోర్దయం కూడా అయింది. కాని అలసట, ఆకలిచేత శరీరం కృశించింది. ఏదో ఆతృత,విసుగు, వెంగచేత యేమీ తోచలేదు. దేవుని మీద కోపం వచ్చింది నాకు. క్రమము పదిగంటలవస్తూంది. బల్లపరుపుగా నున్న రాతిగుట్ట మీద చొక్కాతలగడాగాచేసుకొని తలవాల్చను కాని నిద్రపడుతుందా? కొన్ని ఆలోచనలు వచ్చేయి. క్రమము పదకొండు గంటలయింది.ఏ రోజు ఏ విధంగా సదుస్తుందో వేసవికాలం వున్నమి చంద్రుడు. ఆకాశంలోకి ఒక్కసారిచూచాను ఇక యేమి చేయాలో నాకు తోచలేదు, చేతి వాచీ తన కర్తవ్యం అది నిర్వర్తిస్తూంది నాచెవి దగ్గర ఆ నిశ్శబ్దంలో అరొక్కటేనాతో యేదో అంటూంది. బహుశః పదకొండు గంటలయాయని అనుకుంటాను ఆ చూపుడు భాష అర్థం.

ఏ రోజు యే విధంగాగడవాలో యేవిధంగా గడుస్తుందో ఎవ్వరూ భవిష్యత్తును గుప్పెటలో పెట్టుకుని జంతర్ మంతర్ లాగ చూడలేరు. నా గుండె జెంగచేత బరువెక్కింది. చల్లగా వాయుదేవుడు మాత్రం తనకు తోచినట్లు నాకు ఉపకారంచేస్తున్నాడు. చుట్టూచెట్లుప్రక్కన కొలను. ఆ కాశంలోకి ఒక్కసారి చూశాను. పున్నమిచంద్రుని చేరుదామని తారలు పరువు లేస్తున్నాయి నిశ్శబ్దంలో చెట్ల పూవులు మాత్రం వెన్నెల తెల్లదనానికి మెరుస్తూ గా

గ్రహస్థితి

వృషభంలో బుధ,శుక్రులు, మిథునంలో రవి, రాహువులు, సింహంలో కుజుడు. ధనుస్సులో కేతువు, మకరంలో వక్రి శని, మీనంలో గురుడు. మిథున, కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక.)

కార్య కలాపాలలో ఒక అడుగు ముందుకు వేయకల్గుతారు. మీ తోటి లోగడవ్యతిరేకంగా ఉన్న వ్యక్తులు మీ పలుకుబడిని గుర్తించి మనసు మార్చుకుంటారు. అవసర సమయాలలో మీకు సహాయం కూడా చేస్తారు. వ్యవహార అలుకూలతలు కల్గుతాయి. అప్పుల్తుగా అవ్వాలు వచ్చి ప్రయాణాలు చేస్తారు దూరపు బంధువులను కలుసుకుంటారు. పుణ్య క్షుభకార్యాలోచనలకు గ్రహస్థితి అనుకూలంగా ఉంది కొద్దిగా పిల్లలను గురించిన ఆందోళన కల్గుతుంది, ఆర్థికంగా సంతోషం ఉంటుంది. కుటుంబభర్యులు పెరుగుదలగా ఉండును. వ్యవసాయ పనుల ప్రయత్నాలు అంచనా ప్రకారం సాగిపోతాయి. విద్యార్థులకు ఉత్సాహం పెరుగుతుంది. కమీషన్ బేరాలు లాభించును. వృత్తి వ్యాపారాలలో పెట్టుబడులు పెంచుతారు. నూతన వౌకర్లను నియమిస్తారు.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర1,2)

మీరు ధైర్యంతో ముందుకు పోయే ప్రయత్నాలు చేస్తారు. కాని కొందరు. మధ్యలో ప్రవేశించి మీకు అనుమానాలు కల్గించే వార్తలందిస్తారు, నిరుత్సాహపడకుండా మీ పనులు చూచుకోండి శుభకార్యాలోచనలు అనుకున్న ప్రకారం జరుగక వాయిదా పడతాయి. మీరు న్యాయంగా మాట్లాడి బంధువులతో నిమ్మార్యాలు తెచ్చుకుంటారు ఆదాయం పెరిగే సూచనలు కన్పించక పోయినా ఖర్చులు మాత్రం తగ్గిందేరు భార ప్రారంభంలో సంతోషవార్తలు, జాబులు అందుతాయి. గవర్నమెంటు నుంచి కావలసిన పనులకు అధికారుల సహాయముంటుంది పాడి పంటలలోమార్పులుండవు, వ్యవసాయపు ప్రయత్నాలకు కొద్ది ఇబ్బందులు కలిగి సర్దుకుంటాయి, వృత్తి వ్యాపారాలలో పోటీలుంటాయి. పెట్టు బడులు పెంచడం మంచిది కాదు. ఉద్యోగంలో క్రమ ఎక్కువగా ఉంటుంది,

మిథునం

(మృగశిర 3,4, ఆరుద్ర,పునర్వసు1,2,3)

మీ మాటకు విలువ పెరుగుతుంది ప్రయత్నించిన పనులు అనుకున్నట్లు అంచనా ప్రకారం సాగిపోతాయి. మీ అవసరాలకు ఏదో విధంగా డబ్బు సమకూరుతుంది. బంధు మిత్రులతోనూ సంతోషవరచర్చలానికి డబ్బు ఖర్చు చేస్తారు కొందరు మిమ్ములను స్వలాభపరులని నిందిస్తారు. ఇన్‌స్యూరెంసు కమీషన్ బేరాలు చురుకుగా సాగుతాయి. జ్ఞాతివర్గ బంధువులలో అనారోగ్యవార్తలు వచ్చును. మీకు గర్భశోకమందు అజీర్ణం వంటి అనారోగ్య మాచనలున్నవి. ప్రయాణాలు సాగవు. వృత్తి వ్యాపారాలు పోత్సాహంగా ఉంటాయి. ఉద్యోగం మర్యాదగా నడిచిపోతుంది. మీరు ఇతర పనుల తొందరలవల్ల వ్యవసాయపనుల యందు శ్రద్ధ వహించలేరు, సంతతి వల్ల సంతోషం లభిస్తుంది, విద్యార్థులకు అదుర్దా పెరుగుతుంది,

కర్కాటకం

(పునర్వసు, పుష్యమి, ఆశ్లేష)

మంచి అనేది అందరితోను పనికి రాదు, కొందరు మీతో అనుకూలంగా ఉన్నట్లు నటిస్తూ మీ రహస్యాలు మీ ప్రతికక్షులకు చేరవేసే ప్రయత్నంలో ఉంటారు. అందు వల్ల సాధ్యమైనంత వరకు అనుమానాస్పదమైన మనుష్యులను దగ్గరకు చేర్చకండి మీకు ఇష్టం లేక పోయినా సంఘకార్యాలలోపాల్గొంటారు సాహస కార్యాలకు దిగవలసి వస్తుంది. వార మధ్యలో జరిగే సంఘటనలు చికాకు కల్గించును. ఆదాయం తృప్తిగా ఉండును పొగడ్తలకు మెత్తపడి వృథా ఖర్చులు చేస్తారు, వ్యవసాయపు పనుల యందు శ్రద్ధ వహిస్తారు స్త్రీల సలహాలు కొంతవరకు మీకు సహాయకారిగా ఉండును వృత్తి వ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి, ఉద్యోగంలో తిరిక ఉండదు. ప్రయాణాలు చేస్తారు. కుటుంబ కలతలు రాకుండా జాగ్రత్తపడండి.

సింహం

(మఘ పుబ్బ, ఉత్తర)

వివాద గ్రస్తమైన వ్యవహారాలు మీ బుద్ధికుశలతో రాజీగా పరిష్కరించగల్గుతారు, అందుకు తగిన సహాయం చేసే మనుష్యులు దొరుకుతారు. పదిమందిలో మీ మాటకు విలువ పెరుగుతుంది వస్తువాహనాలు కొంటారు. పుణ్యకార్యాలయందు పాల్గొంటారు. మీరు బంధువుల పొరపాట్లను ఓర్చుకోలేక వాటిని బయట పెట్టి నిష్ఠూర్యాలు తెచ్చుకుంటారు. దానాదాయం పెరుగుతుంది. శుభకార్యాలు నిర్ణయిస్తారు. స్పెక్యులేషన్‌లో నష్టంరాదు. ప్రయాణాలు వాయిదా వేసుకోండి. అధికారులను కలుసుకుంటారు విద్యార్థులకు ఆనంద దాయకంగా ఉండును. ఫ్యాక్టరీలలో సంబంధం కలవాటికి పోత్సాహంగా ఉంటుంది వృత్తి వ్యాపారాలలో బాధ్యతలు పెరుగుతాయి, ఉద్యోగంలో పంతో పంకిల్గుతుంది.

ఈవారం గ్రహబలం

23-6-1963 మొదలు 29-6-1963 వరకు

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1, 2)

మీ శ్రేయోభిలాషులు మీకు సహాయంగా ఉండి మీకు పనుల భారం తగ్గిస్తారు, విజ్ఞానాత్మక కృషి ఫలిస్తుంది వృత్తికి సంబంధించినవిద్యా ప్రయత్నాలకు అవకాశాలు కన్పించును గృహములు, భూములు అభివృద్ధి చేయకల్గుతారు. పాడిపంటలు తృప్తిగా ఉండును వృత్తి వ్యాపారాలలో నూతన ప్రయత్నాలు చేస్తారు. బంధు గృహాల శుభకార్యాలలో పాల్గొంటారు. దైవచింతన పెరుగుతుంది. వౌకర్ల వల్ల ఖర్చులు పెరుగుతాయి. కుటుంబంలో సంతోషం పొందుతారు ఆర్థికాభివృద్ధికి దేసే కృషి ఫలిస్తుంది అప్పులను తగు దూరంలో ఉంచండి ఆరోగ్యాలు బాగుంటాయి. పిల్లల వల్ల ఆనందం పొందుతారు. ఉద్యోగంలో నూతన అవకాశాలు కన్పించును వార ప్రారంభంలో శుభ లేఖ లందుతాయి.

తుల

(చిత్త 3, 4 స్వాతి విశాఖ 1, 2, 3,)

పరిస్థితులు మెరుగు పడి ఉత్సాహం కల్గుతుంది. నూతన వ్యక్తుల పరిచయం లభిస్తుంది. బయటనుండి పనులు కావలసిన వైకాలు సమయానికి అందవు. ఇవ్వవలసిన వారి వత్తిడి ఎక్కువగా ఉంటుంది. కుటుంబంలో శుభ కార్యాలోచనలు నెరవేరుతవి. సభలు సమావేశాలలో పాల్గొంటారు. విందులారగిస్తారు. విద్యా ప్రయత్నాలకు వోరాలో ఉన్న వ్యక్తుల సహాయ ముంటుంది. యంత్రములు వాహనముల మరమ్మతులకు డబ్బు ఖర్చు అవుతుంది. స్త్రీల సలహాలకు విలువ ఇస్తారు. ఇరుగుపొరుగు వారి ఇబ్బందులకు సహాయం చేస్తారు. కుటుంబ చికాకులు తొలగిపోయి సంతోషం కల్గుతుంది. స్పెక్యులేషన్‌కు గ్రహబలం అనుకూలం కాదు. పితృవర్గ బంధువుల ఆరోగ్యం బాగుండదు. వృత్తి వ్యాపారాలు పోత్సాహం కల్గించును. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలు సంపాదించుకుంటారు.

వృశ్చికం

విశాఖ 4, అనూరాధ, జ్యేష్ట)

మీకు సాటివారితో గౌరవం లభిస్తుంది. ప్రయత్నాలు నిర్విఘ్నంగా సాగిపోతాయి. ఆర్థిక సహాయం దొరుకుతుంది. బంధు మిత్రులతోనూ సంతోష వరచర్చలానికి డబ్బు ఖర్చు చేస్తారు కొందరు మిమ్ములను స్వలాభ పరులని నిందిస్తారు. ఇన్‌స్యూరెంసు కమీషన్ బేరాలు చురుకుగా సాగుతాయి. జ్ఞాతివర్గ బంధువులలో అనారోగ్యం చేస్తుంది అనవసరమైన ఘర్షణలు పెంచడానికి చూస్తారు. అందువల్ల జాగ్రత్తగా ఉండడం మంచిది. భూములు కవుళుకు ఇచ్చే వ్యవహారాలు అశాంతి కల్గించును ఆదాయంలో మార్పులుండవు అనవసరపు దండుగ ఖర్చులు చేస్తారు. స్త్రీల వల్ల లాభం కల్గుతుంది. స్పెక్యులేషన్ లంభిస్తుంది. యంత్రములు, వాహనముల వల్ల ధనవ్యయం పెరుగుతుంది. కుటుంబంలో జాగ్రత్తలు తీసుకోకుండా జాగ్రత్త పడండి దూర ప్రయాణాలు సాగుతవి వృత్తి వ్యాపారాలు లోగడకంటే పోత్సాహంగా ఉంటాయి. ఉద్యోగం మీ అంచనా ప్రకారం పనులు జరుగుతవి. 24, 25 లలో సంతోష వార్తలు వింటారు.

ధనుస్సు

ధనిష్ట 3,4 శతభిషం,పూర్వాభాద్ర12 3, శక్తికి మించిన భారాలు పైన పెట్టుకొనుట వల్ల అప్పుడప్పుడు ఆదుర్దాకల్గుతుంది ధైర్యంతో నిలబడి మీ బాధ్యతలు నెరవేర్చుకుంటూ ముందుకు పోకల్గుతారు ఒకరిని ఆశ్రయించకుండా మీ స్వశక్తి మీద ఆధారపడకల్గుతారు. శుభకార్య నిర్ణయాలకు ప్రయాణాలు చేస్తారు స్థిరచరాస్తుల అభివృద్ధి ఫలిస్తుంది దేవతా దర్శనం, వస్త్రాలు చేస్తారు. ఆదాయ వృద్ధిని గురించి దేసే ప్రయత్నాలు కలసి వస్తాయి. ఇన్‌స్యూరెంసు, కమీషన్ బేరాలు లాభించును భాగస్తులలో ఒకరికి అనారోగ్యం చేయవచ్చు కుటుంబ వాతావరణ ప్రశాంతంగా ఉంటుంది సత్పురుషుల సాంగత్యం లభిస్తుంది. సంఘంలో గౌరవ హోదాలు భాగుంటాయి. విద్యకు సంబంధించిన ప్రయత్నాలకు సదవకాశాలు కన్పించును. ఉద్యోగ సమస్యలు తీరిపోతాయి, వ్యాపారంలో తృప్తిఉంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 2,3,4 ఉత్తరాభాద్ర రేవతి)

మీ పనులు మామూలుగా సాగుతున్నా ఇతరులు చేసే పుకారులవల్ల సందేహాలు పడతారు. దైవకృప వల్ల మీకు ఏ లోటూ రాదు. వృత్తి వ్యాపారరంగంలో జయం పొందుతారు కుటుంబంలో ఖర్చులు పెరగడం వల్ల అప్పు డప్పుడు చికాకు కల్గుతూ ఉంటుంది. అప్పులిచ్చే పని ప్రస్తుతం పెట్టుకోవద్దు. బంధువుల శుభకార్యభారం పైన పడుతుంది ప్రయాణాలు చేయవలసి ఉంటుంది ఇతరులు చేసిన పొరపాట్లకు ఆవేశం తెచ్చుకోకండి. వ్యవసాయపు పనులు ప్రారంభించి అందుకు కావలసిన ఏర్పాట్లు చేస్తారు రావలసిన బాకీలు అనుకున్న సమయానికి రావు. కొద్ది బుణాలు చేయవలసిఉంటుంది. వారాంతమందు గొప్ప పని సాధించ కల్గుతారు. వృత్తి వ్యాపారాలు భాగస్తులతో అభివృద్ధి వరుస్తారు. ఉద్యోగం గౌరవంగా సాగిపోతుంది.

మీ ప్రశ్నకు జవాబు

ఏ, నా. రావు (కర్నూలు) లాటరీలు లాభించవు. విద్యకు ఆటంకములు కల్గును. మెట్రిక్యులేషన్‌లో కష్టపడి ప్యాసవుతారు.

రా. రా. రావు (గోటీవల్లి) మీ 23 వయసులో వివాహమగును. పిల్ల అందమైనది. దైవ చింతన కలిగి, అయినింటిదిగా ఉండును, ద్వితీయ శ్రేణిలో ప్యాసవుతారు.

కె. జ. (మహంకాళివీధి) 1969 లో వివాహము, పై సంవత్సరం స్థిరమైన ఉద్యోగము దొరుకును.

కో. శ్రీ (చుదిబజార్) చికిత్స వల్ల పై సంవత్సరం బాగు పడుతుంది.

వే. రా. కృ. మూర్తి (విజేకనగర్) యీ ప్రయత్నంలో పరీక్ష ప్యాసవుతుంది గంగారాం (నవీపేట) మీ 20 వయసులో ఉద్యోగ ప్రాప్తి కల్గును.

ఎన్ ఎం. కృ (బొలారం) జులై నెలలో సర్టిఫికేటు లభిస్తుంది

యస్. శ్రీ. రం. రా (దుబ్బాక) పైచదువు ఉన్నది.

యం. పం. (మహబూబ్‌నగర్) యీ వరీక్ష పూర్తి అవుతుంది, ఇంజనీరింగు చదువు ప్రయత్నించండి.

శంకరుడు (శికింద్రాబాద్) పిల్లవానికి విద్య బాగుగా వచ్చును. మంచి అభివృద్ధి కనపడుచున్నది.

కుమారస్వామి (శికింద్రాబాద్) 33 వయసులో అకస్మాద్ధన యోగ సూచన లున్నవి.

కం. ల. వ. ప్ర. రా. (సత్యనారాయణపురం) గవర్నమెంటు ఉద్యోగము దొరుకుతుంది.

గెం సా. శి. (చందానగరం) మీకు వ్యవసాయము, వ్యాపారము రెండూ లాభించును.

భూపతి (సిరిసిల్ల) పిల్ల, పిల్లవాని నక్షత్రములనుబట్టి 26 కి 26 గుణములు వచ్చినవి. అందువల్ల భార్యాభర్తల కుటుంబ జీవితము ఆనందముగా ఉండును.

సు. (హిందూస్తానీ గల్లి)పురుష సంతానము కల్గును. ఋణబాధలు సంవత్సరాది లోపల తీరిపోవును.

టి. ము. స్వా. (మార్కెట్టు వీధి) మీ పిల్లవాడు సుఖముగా ఉన్నాడు. జాబు తొందరలో వచ్చును. పెళ్ళియినింగు పూర్తి అయిన వెంటనే మీ వద్దకు వస్తాడు.

పి. బి. గు (కలబ్‌గూరు) ప్రబయినింగులో సీటు దొరుకునుంది.

నర్సింలు (కోహిర్) వివాహము తెలుగు సంవత్సరాదినాటికి అగును, గ్రాడ్యుయేషన్ పూర్తి అవుతుంది హిందీలో నెగ్గుతారు.ట్రాన్సుఫరు ప్రయత్నంకు ఇప్పుడు గ్రహబలం బాగుంది,

చదరంగంలో పావులు

"ఇల చదరంగమందు జనులెల్లరు పావులు..... చిదిపివైతువగాధ సమాధి పేటికన్" కవి కోకిల దువ్వూరి శాశ్వతగానమిది. ప్రపంచంలోని కోటానుకోట్లు యిలాగే. జన్మిస్తున్నారు. నశిస్తున్నారు. వారి ఉనికిగాని, నాశనంగాని బంధువులకు కొందరికి తప్పమిగతా వారికి తెలియదు. వీరి సమష్టి జీవితమే వర్తమానం. వీరు లేనిదే ప్రపంచంలేదు వీరిని గుర్తించే వారు లేరు. గాంధీజీ ఉపవాసం చేసే సరికి సూర్యుడస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం గజగజలాడింది మరొక సామాన్యుడు చేస్తే ఆత్మహత్యా ప్రయత్నంకింద జైలులో పడేవాడు. ఇలాటి పావులు తమ అస్తిత్వమును పార్థకం చేసుకుంటికి ప్రయత్నం చేయరా? చేయలేరా? పార్థకాముకులు కాలేరా? దీనికి జవాబు చేయకనే అనుకోవలసియుంటుంది. విదేశీయుల పురోభివృద్ధిని చూసినయెడల వారు నిర్విరామ కృషివల్లనే పురోగమిస్తున్నారు

ఉన్నదానితో తృప్తి పొందాలనేది సత్యమే కాని ఉన్నది ఈ కాలంలో వుంటుందన్న నిశ్చయంలేదు. నేడున్నది రేపు లేదు వచ్చిన జీవం నేడు చాలుతుంది మళ్ళా నెల చాలకపోవచ్చును నిర్విరామకృషి ద్వారా "ఒకరేమనుకుంటారోనను" భావనలను పారదోలి పనులు చేయటం ద్వారా మనలను మనం అభివృద్ధి చేసుకోవాలి కాని యెడల వాడు నశిస్తాడు లెక్కలేని పావులలో పావుగా అవకాశాలు లభించిన యెడల సద్వినియోగం చేయటం మామూలు విషయం. అవకాశాలను సృష్టించుకొని సద్వినియోగం చేయవలెను అదే ఘనత.

ఏదో రోజులు గడుస్తున్నాయ్ అన్న మనస్తత్వం నశించాలి. రోజులెలా గడవాలన్న మనస్తత్వం నేడవసరం. కాలంను మన చేతులతో గడపాలి. "ఇంత చదువు చదివి యీపనా" అనే భావనకు మన యువకులు స్వస్తిచెప్పి నిరర్థకంగా యెరులకు భారంగా కాలం గడిపేకంటే యీ పనేనా చేయాలన్న భావనరావలె కష్టమును రెండు చేతులా స్వీకరించటం అవసరం. ఒకవని నొకరు చేయుచున్నారు. వారితో పోటీ యెందులకని మానరాదు. "యత్నేకృతేయన నిర్యత్నకోత్రదోషః" అనునట్లు ప్రయత్నము చేయవలెను.

"జాలోహమస్మి" యని గీతాకారు అన్నారు జాలమే దైవము. ప్రతి క్షణము గడచి మనలను మృత్యువన్నిధికి చేరునిపోవుచున్నది. అట్టి కాలమున యువకులెంతగా వ్యర్థము చేయుచున్నారు. గమనించుడు. ఒక జాతి మొత్తమంతా జాతి వారు గడువు కాలపు విలువపై బాధారపడి యుండును. ఉత్తమ గ్రంథ పఠనలోగాని, తక్కువ పెట్టుబడి వ్యాపారములో గాని కాలమును సద్వినియోగము చేయలేరా? ఆంగ్లములో అసంఖ్యాకములగు పుస్తకములు గలవు, మన మాతృభాషలో గలవు. పాఠ్య గ్రంథములలోనిదిగాని మూలమును చదువని వారు అసంఖ్యాకులు పరీక్షలు ప్యాసుకావలసినది మాత్రము చదివి తృప్తిపొందు యువకులు అసంఖ్యాకులు. వీరికి కాలమును వ్యర్థపరచుచున్నామను భావనయేలేదు. తరువాత కార్యాలయములలో కర్మచారులయి వీరు అభ్యస్తమయిన కాలదుర్వినియోగమును విడువలేకున్నారు.

కాలమును సద్వినియోగము చేయుట ద్వారా జీవితమును పురోగమింప చేసుకొన వచ్చును. జీవితములో దినములో నేవేళలో పని యుండదో అవేళను గ్రంథ పఠనలో గాని గృహ పయోగవస్తుతయారీలో గాని గడుపుటలో నెంత యానందమున్నది! యువా వస్థలో వ్యర్థముగా కాలపు గడుపుట కన్న ఆత్మ విశ్వాసనశారి చేరులేదు. ఒంటరిగా గాకున్నా తనతోమనసులుకలిసినవారితో కలిసి నిర్ణీత కార్యక్రమము నేర్పరచుకొని పురోభివృద్ధి సాధించు కొనవచ్చును నేటి యువలోకమున గల మరొక దురభ్యాసము నిర్ణీత కాలమునకు కట్టుబడక పోవుటయే. దీనివలన వ్యర్థ ప్రతిష్ఠలే దెబ్బ తినుచున్నవి. చెప్పెడిదొకటి చేయునదొకటి గల మానవుని నమ్మువారెవరు?

నమ్మకం కలిగించు కొనుట కష్టము. కాని కలిగిన విశ్వాసము పోవుట యనునెంత? సమాజములో జరుగు కార్యమునకు నీ రాకకై యెదురు చూచువారందరి కార్యము వెనుక పడుచున్నది. సమష్టిగా చెంతయో కాలము వ్యర్థమగుచున్నది నిర్ణీత కాలమునకు కట్టుపడిన పనులన్నియు సక్రమముగా జరుగును. జీవితములో ప్రతిదినములో మనమేమి చేసినా మనుజ్ఞాసనల వరచు కొనవలెను ఆనాడే మానవత్వము పూర్తి యగుచున్నది లేనిచో జీవితమున ప్రాలు వారంభించి కష్టమునుగాని సుఖమును గాని పొందవలె. కష్టములు కలిగిన మార్చుకొని మరొక విధము ననుసరించవలెను. అదియే అనుభవము. కష్టముల నెదుర్కొన భయపడు భీరువులు జీవితములో సాధించగలదిలేదు. ఒకబరువైన వస్తువు నెత్తలేము తొలగించవలేమని యోచించుచు కాలయాపన జేయుటకన్న నొకవక్కు చేయివైచి ప్రక్కకు నెట్టయత్నింపవలెను. నేడుసర్వత్ర వ్యాపించియున్న నిరాశా, నిస్పృహలు వాలు కుర్చీ వ్యాఖ్యానములు, విదుర్నలు పోవుటకు యువజనులకు కార్యక్రమమవసరముగా నున్నది. అది ప్రభుత్వమో, సంస్థలో తయారుచేసి శిక్షణ నీయగలదని నాటివరకు జాగ్రత్త లేదని యూరకుంటు తగదు. ఎవరికి వారే తమ కార్యక్రమమును తయారుచేసుకోవలెను అంతస్తులు సాంఘిక మర్యాదలు జీవితము విలువలను మార్చలేవు జీవితపు విలువ జీవితమును గడుపుటలోనే యున్నది కొన్ని దినముల క్రిందట సంసారులు బట్టలు కుట్టుటను సంఘము హర్షించలేదు. కాని నేడు పట్టణములలో సంసారుల యిండ్లలో బట్టలుకుట్టుమిషనులవని చేయుట గమనించుచున్నాము. తమ రాబడి నావిరముగ నెంపుజేయుచున్నవారి నభినందించుచున్నాము. ఇట్లుగానే రోజులు మారగలవు నిరుద్యోగులై కాలమును వ్యర్థము చేయుటకన్న దొరికిన పనిని చేకొనిన యెడల తమ కాలమును సద్వినియోగము చేయుటలో ఘనత కలుగును లేనిచో వారు పోయిన పావులే.

మోదుకూరి తరణ్యశర్మ

మాలికచేసి వ్యర్థ పరచుకొని విచారించుకోటానా కోట్లలో జీవులలోని వారమే యగుచున్నాము దీనికి ప్రభుత్వమును సమాజమును నిందించిన లాభమేమి? ఒకరి నిందిప బూను ముందు నీపేమి చేసినది గమనించుట వసరము—

అనుభవం కూడా విద్యయే. కాని దానిని గ్రహించుటకు యత్నము, అవకాశములు కావలయును, అవి పొందుటకు ముందునకడుగు వేయవలెను. రాబడి చాలని వారొకరు యిట్లు చేసిన పరిస్థితి బాగుపడి యుండునని యోచించుటవలన ఫలమేమి గలదు. దాని ఎందుకు బాధని అనిపించాలి?" అని ఇద్దరు మిత్రులూ నిలవదీసి అడిగారు.

ఇంతలో న్యగలోవ్ తన చేత్తో జేబులు తడుముకొంటూ తల వక్కకు తిప్పుకొని ఇంజన్ల అధిపతి ఇంటివంక రెప్ప వాల్చకుండా చూస్తున్నాడు "ఒక్క నిముషం ఓపికపట్టు వెనక మనం ముగురం ఒకే సిగరెట్ కాల్చుకునే వాళ్ళం కదూ" అని మొదటి మిత్రుడు జేబులో నుంచి "బౌదర్బిక" సిగరెట్ పెట్టెను, తీసిఒక సిగరెట్ అంటించి తను మూడు దమ్ములు పీల్చుకొని, తన మిత్రుడి కిచ్చాడు. ఆ మిత్రుడు మూడు దమ్ములు పీల్చుకొని న్యగలోవ్‌కు సిగరెట్ అందించాడు. న్యగలోవ్ "వొద్దు ధన్యవాదాలు నా దగ్గర సిగరెట్ పెట్టె వుంది" అంటూ మళ్ళీ జేబులు తడుముకున్నాడు.

"నీ దగ్గర సిగరెట్ పెట్టె లేదని కాదు, ముగ్గురం సరదాగా వెనుకటిలోగా ఒక సిగరెట్ కాగుదామని" అన్నాడు రెండో మిత్రుడు.

"ఏం ఆలోచన? ఎంత సొంపుగా వుంది? ఇంతకంటే అనారోగ్యకరమైనది ఇంకొకటివుందా? రోగాలను కొని తెచ్చుకోటం అంటే యిదే"నని అసహ్యించుకున్నాడు న్యగలోవ్.

తక్కిన మిత్రు లిద్దరూ ఒకరి ముఖం ఒకరు చూచుకున్నారు తెల్లపోతూ; జేబులోనుంచి న్యగలోవ్ మెరుస్తున్న ఒక సిగరెట్ కేస్ తీసి ఇద్దర్ని చెరొక సిగరెట్ తీసుకొనమన్నాడు. తనొక సిగరెట్ తీసుకొని అధిపతి ఇంటి మెట్ల వైపు నడిచాడు.

ఆ ఇద్దరు మిత్రులూ న్యగలోవ్ తోపాటు మెట్లదాకా వెళ్ళారు సాగనంపటానికని.

రేపు ఉదయం మనం కలుసుకుందాం!" అన్నాడు న్యగలోవ్ మిత్రుడు దగ్గర సెలవు తీసుకుంటూ.

ఆ ఇద్దరు మిత్రులూ న్యగలోవ్ మెట్లెక్కి పైకి పొయ్యేటంత వరకూ మెట్లదగ్గరే ఉండి పొయ్యారు కొయ్య బొమ్మల్లా. ఒక అగ్గిపుల్ల గీసి న్యగలోవ్ ఇచ్చిన సిగరెట్లను చెరొకటి ముట్టించారు.

"హూ! వెధవది. వెంటువాసన కొడుతున్న దేమిట్రా?"అంటూ మొదటి వ్యక్తి ఒక్కగుక్కన్నా పీల్చుకుండానే కింద పారేశాడు. రెండో మిత్రుడూ తన చేతిలోని సిగరెట్‌ను గిరవాటు వేశాడు. దూరంనుంచి ఇంజన్ల షెడ్ దగ్గర వేల కడుగుతున్నట్టుంది, నీళ్లు జలజల ప్రవహిస్తున్న చప్పుడయింది. దుమ్ము, ధూళీ, ముసికి అంతా కాలువపైపుకి కొట్టుక పోతున్నది. జలజలమని దూకుడుగా వస్తున్న ఆ నీళ్ల చప్పుడుకు తగ్గట్టు పదంవేసుకుంటూ ఇంటివారి పట్టారు ఆ మిత్రులు.

బల్గేరియన్ కథానిక

అల్పబుద్ధి

ప్లాట్‌ఫారందగ్గరకుసామాన్లపెట్టెలను చేరవేసిన రైలుబండి వాటిని విడగొట్టటం కావటంతోటే తృటిలో కదిలిపోయింది. కొంత దూరం వెళ్ళిన అబండినిహాస గృహాలు నిర్మాణమవుతున్న చోట ఒక్క క్షణం ఆగిందో. లేదో బొద్దుగా వున్న ఒక వ్యక్తి ఇంజన్ మెట్ల మీద నుంచి క్రిందకు దిగాడు. ఇంజన్ డ్రైవర్ ఆ వ్యక్తి చేతి సంచిని దాని కక్కడ మరకపడి మాసిపోకుండా నిలిచేటట్టు "యత్నేకృతేయన నిర్యత్నకోత్రదోషః" అనునట్లు ప్రయత్నము చేయవలెను.

"జాలోహమస్మి" యని గీతాకారు అన్నారు జాలమే దైవము. ప్రతి క్షణము గడచి మనలను మృత్యువన్నిధికి చేరునిపోవుచున్నది. అట్టి కాలమున యువకులెంతగా వ్యర్థము చేయుచున్నారు. గమనించుడు. ఒక జాతి మొత్తమంతా జాతి వారు గడువు కాలపు విలువపై బాధారపడి యుండును. ఉత్తమ గ్రంథ పఠనలోగాని, తక్కువ పెట్టుబడి వ్యాపారములో గాని కాలమును సద్వినియోగము చేయలేరా? ఆంగ్లములో అసంఖ్యాకములగు పుస్తకములు గలవు, మన మాతృభాషలో గలవు. పాఠ్య గ్రంథములలోనిదిగాని మూలమును చదువని వారు అసంఖ్యాకులు పరీక్షలు ప్యాసుకావలసినది మాత్రము చదివి తృప్తిపొందు యువకులు అసంఖ్యాకులు. వీరికి కాలమును వ్యర్థపరచుచున్నామను భావనయేలేదు. తరువాత కార్యాలయములలో కర్మచారులయి వీరు అభ్యస్తమయిన కాలదుర్వినియోగమును విడువలేకున్నారు.

కాలమును సద్వినియోగము చేయుట ద్వారా జీవితమును పురోగమింప చేసుకొన వచ్చును. జీవితములో దినములో నేవేళలో పని యుండదో అవేళను గ్రంథ పఠనలో గాని గృహ పయోగవస్తుతయారీలో గాని గడుపుటలో నెంత యానందమున్నది! యువా వస్థలో వ్యర్థముగా కాలపు గడుపుట కన్న ఆత్మ విశ్వాసనశారి చేరులేదు. ఒంటరిగా గాకున్నా తనతోమనసులుకలిసినవారితో కలిసి నిర్ణీత కార్యక్రమము నేర్పరచుకొని పురోభివృద్ధి సాధించు కొనవచ్చును నేటి యువలోకమున గల మరొక దురభ్యాసము నిర్ణీత కాలమునకు కట్టుబడక పోవుటయే. దీనివలన వ్యర్థ ప్రతిష్ఠలే దెబ్బ తినుచున్నవి. చెప్పెడిదొకటి చేయునదొకటి గల మానవుని నమ్మువారెవరు?

నమ్మకం కలిగించు కొనుట కష్టము. కాని కలిగిన విశ్వాసము పోవుట యనునెంత? సమాజములో జరుగు కార్యమునకు నీ రాకకై యెదురు చూచువారందరి కార్యము వెనుక పడుచున్నది. సమష్టిగా చెంతయో కాలము వ్యర్థమగుచున్నది నిర్ణీత కాలమునకు కట్టుపడిన పనులన్నియు సక్రమముగా జరుగును. జీవితములో ప్రతిదినములో మనమేమి చేసినా మనుజ్ఞాసనల వరచు కొనవలెను ఆనాడే మానవత్వము పూర్తి యగుచున్నది లేనిచో జీవితమున ప్రాలు

హెచ్. పొల్యాకోవ్

ఎందుకు బాధని అనిపించాలి?" అని ఇద్దరు మిత్రులూ నిలవదీసి అడిగారు.

ఇంతలో న్యగలోవ్ తన చేత్తో జేబులు తడుముకొంటూ తల వక్కకు తిప్పుకొని ఇంజన్ల అధిపతి ఇంటివంక రెప్ప వాల్చకుండా చూస్తున్నాడు "ఒక్క నిముషం ఓపికపట్టు వెనక మనం ముగురం ఒకే సిగరెట్ కాల్చుకునే వాళ్ళం కదూ" అని మొదటి మిత్రుడు జేబులో నుంచి "బౌదర్బిక" సిగరెట్ పెట్టెను, తీసిఒక సిగరెట్ అంటించి తను మూడు దమ్ములు పీల్చుకొని, తన మిత్రుడి కిచ్చాడు. ఆ మిత్రుడు మూడు దమ్ములు పీల్చుకొని న్యగలోవ్‌కు సిగరెట్ అందించాడు. న్యగలోవ్ "వొద్దు ధన్యవాదాలు నా దగ్గర సిగరెట్ పెట్టె వుంది" అంటూ మళ్ళీ జేబులు తడుముకున్నాడు.

"నీ దగ్గర సిగరెట్ పెట్టె లేదని కాదు, ముగ్గురం సరదాగా వెనుకటిలోగా ఒక సిగరెట్ కాగుదామని" అన్నాడు రెండో మిత్రుడు.

"ఏం ఆలోచన? ఎంత సొంపుగా వుంది? ఇంతకంటే అనారోగ్యకరమైనది ఇంకొకటివుందా? రోగాలను కొని తెచ్చుకోటం అంటే యిదే"నని అసహ్యించుకున్నాడు న్యగలోవ్.

తక్కిన మిత్రు లిద్దరూ ఒకరి ముఖం ఒకరు చూచుకున్నారు తెల్లపోతూ; జేబులోనుంచి న్యగలోవ్ మెరుస్తున్న ఒక సిగరెట్ కేస్ తీసి ఇద్దర్ని చెరొక సిగరెట్ తీసుకొనమన్నాడు. తనొక సిగరెట్ తీసుకొని అధిపతి ఇంటి మెట్ల వైపు నడిచాడు.

ఆ ఇద్దరు మిత్రులూ న్యగలోవ్ తోపాటు మెట్లదాకా వెళ్ళారు సాగనంపటానికని.

రేపు ఉదయం మనం కలుసుకుందాం!" అన్నాడు న్యగలోవ్ మిత్రుడు దగ్గర సెలవు తీసుకుంటూ.

ఆ ఇద్దరు మిత్రులూ న్యగలోవ్ మెట్లెక్కి పైకి పొయ్యేటంత వరకూ మెట్లదగ్గరే ఉండి పొయ్యారు కొయ్య బొమ్మల్లా. ఒక అగ్గిపుల్ల గీసి న్యగలోవ్ ఇచ్చిన సిగరెట్లను చెరొకటి ముట్టించారు.

"హూ! వెధవది. వెంటువాసన కొడుతున్న దేమిట్రా?"అంటూ మొదటి వ్యక్తి ఒక్కగుక్కన్నా పీల్చుకుండానే కింద పారేశాడు. రెండో మిత్రుడూ తన చేతిలోని సిగరెట్‌ను గిరవాటు వేశాడు. దూరంనుంచి ఇంజన్ల షెడ్ దగ్గర వేల కడుగుతున్నట్టుంది, నీళ్లు జలజల ప్రవహిస్తున్న చప్పుడయింది. దుమ్ము, ధూళీ, ముసికి అంతా కాలువపైపుకి కొట్టుక పోతున్నది. జలజలమని దూకుడుగా వస్తున్న ఆ నీళ్ల చప్పుడుకు తగ్గట్టు పదంవేసుకుంటూ ఇంటివారి పట్టారు ఆ మిత్రులు.

చౌ ఎన్-లై మాటలు, చేతలకు మధ్య అఖాతం

(8వ పేజీ తరువాయి)

1960 ఏప్రిల్ 19వ తేదీన చౌ—ఎన్‌లై మూడవసారి భారత ప్రధానిసెహరూతో చర్చల నిమిత్తం ఢిల్లీ వచ్చారు. పల్లి ఒకసారి ఇండియా చైనా స్నేహబాంధవ్యాలను గురించి మెరమెచ్చు మాటలతో ప్రసంగాలు చేసివెళ్ళాడు చౌ—ఎన్ లై ఆయన ఢిల్లీ వచ్చి రాన దంత